యాజమాన్య పద్ధతులు చేపట్టాలి

పామాయిల్ తోటను పరిశీలిస్తున్న మండల ఉద్యాన అధికారి సందీప్

దమ్మపేట, ఏప్రిల్ 8: ఎండలు తీవ్రంగా ఉండే ఏప్రిల్, మే నెలల్లో పామాయిల్ తోటల్లో రైతులు ప్రత్యేక యాజమాన్య పద్ధతులు చేపట్టాలని మండల ఉద్యాన అధికారి సందీప్ పామాయిల్ రైతులకు సూచించారు. సోమవారం ఆయన మండలంలో పామాయిల్ తోటలను పరిశీలించారు. మండలంలో 30,292 ఎకరాల్లో పామాయిల్ సాగవుతుండగా వీటిలో 13,750 లేత పామాయిల్ తోటలు వున్నాయని తెలిపారు. ప్రతి మొక్కకు ఇరువైపులా 30-40 లీటర్లు గంటకు నీటినిచ్చే మైక్రో జెట్‌లను ఏర్పాటు చేసుకోవాలి. మూడు సంవత్సరాలు నిండిన మొక్కకు రోజుకు 150-200 లీటర్ల నీటిని, నాలుగు సంవత్సరాలు పైబడిన మొక్కలను రోజుకు 250-300 లీటర్ల నీటిని అందించాలన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీలో వ్యర్థాలైన షెడెడ్ ఫైబర్ (పీచు), డీ మక్కులను సైమల్చింగ్ వేసుకుని తేమను కాపాడుకోవడంతో పాటు కుళ్లిన తరువాత మొక్కలను జీవన ఎరువుగా వినియోగపడుతుందని సందీప్ సూచించారు. ఈ సూచనలు పాటించి పామాయిల్ పండ్ల గెలల దిగుబడులు తగ్గకుండా రైతులు లాభ పడాలని సందీప్ అన్నారు.

ముస్లిం ఉద్యోగులకు పండ్లు పంపిణీ

పండ్లు అందజేస్తున్న సింగరేణి అధికారులు

మణుగూరుటౌన్, ఏప్రిల్ 8: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా బేస్ వర్క్‌షాప్‌లో పనిచేస్తున్న ముస్లిం ఉద్యోగులకు ఇఫ్తార్ కోసం పండ్ల ప్యాకెట్లు అధికారులు సోమవారం అందజేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పీకేఓసీ ప్రాజెక్టు అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్, పీకేఓసీ ఇంజినీర్ వీరభద్రుడు, అధికారులు దాసరి రాజశేకర్, మదార్‌సాహెబ్, ఇస్లావత్ సతీశ్‌కుమార్, మల్లికార్జున్, కార్మిక సంఘాల నాయకులు వై రాంగోపాల్, షాబుద్దీన్, ఉద్యోగులు అబ్దుల్ రవూఫ్, ఇషాక్, తాజుద్దీన్, గౌస్, దీపక్, నరేశ్, నారాయణ, శ్రావణ్ పాల్గొన్నారు.

దుమ్ము నియంత్రణ చర్యలు చేపట్టాలి

అధికారులకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మణుగూరుటౌన్, ఏప్రిల్ 8: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని ఓసీ-2 కొత్త సైట్‌లో దుమ్ము సమస్య విపరీతంగా ఉందని, ఎస్‌అండ్‌డీ, కార్మికుల పనిస్థలాలు, వర్క్‌షాప్‌లో లేస్తున్న దుమ్ము నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం గని మేనేజర్, పీఓలకు వినతిపత్రాలు అందజేశారు. వేసవి కాలం కావడంతో ఈ సమస్య నరకంగా మారిందని, ఎండలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో పనివేళలను మార్పు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వై రాంగోపాల్, మేకల ఈశ్వర్, సురేందర్, కోడిరెక్కల శ్రీనివాసరావు, బండారి రవికుమార్, నరేష్, పాపారావు, సుదీప్, సతీశ్, రవీందర్, హుస్సేన్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

రోగులను పరిక్షిస్తున్న వైద్యురాలు లోహిత

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 8: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొమరారం పీహెచ్‌సీ వైద్యురాలు లోహిత అన్నారు. సోమవారం మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 50 మందికి వైద్యురాలు వైద్య పరీక్షలు చేసి, పదిమంది రక్తనమూనాలు సేకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి దృష్ట్యా శరీరానికి పోషక విలువలు అందిచే చల్లటి పదార్థాలు, పండ్ల రసాలు, తగినన్ని మంచినీరు తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పర్ణశాలలో ఉగాది పంచాంగ శ్రవణం

పర్ణశాల, ఏప్రిల్ 8: పర్ణశాల రామాలయంలో మంగళవారం ఉగాది పర్వదినాన రాత్రి ఏడు గంటలకు క్రోధి నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్య అర్చకుడు శేష కిరణ్ కుమార్ చార్యులు, నవమి ఫెస్టివల్ ఆఫీసర్ అనీల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామాలయంలో ఉదయం 5 గంటల నుంచి మూల విరాట్‌లకు అభిషేకాలు, నూతన వస్త్రాలంకరణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉగాది పచ్చడి భక్తులకు పంపిణీ, సాయంత్రం నాలుగు గంటలకు తిరువీధి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, భద్రాచలం బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కోడి కృష్ణవేణి**, W/o : **కోడి అమరేందర్**, వయస్సు : 37 సం॥లు, నివాసం : 2-22/1, నెల్లిపాక శివారు, మల్లెల మడుగు గ్రామ పంచాయితీ, మల్లెలమడుగు గ్రామము, అశ్వాపురం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రార్, ఖమ్మం, బూర్గంపహాడ్ సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలో గల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, నెల్లిపాక శివారు, మల్లెలమడుగు గ్రామ పంచాయితీ, మల్లెలమడుగు గ్రామం, ఇ.నెం. 2-22/1, ఖాళీ స్థలం విస్తీర్ణం 339.60 చ॥గజాలు, ఆర్.సి.సి. బిల్డింగ్ కట్టుబడి విస్తీర్ణం 708.33 చ॥అడుగులు, **డాక్యుమెంట్ నెం. : 76/2024** గల దానికి హద్దులు : **తూర్పు** : గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : కోడి గంగన్న, **ఉత్తరం** : గరిగంటి వెంకన్న, **దక్షిణం** : కర్ల ఉపేందర్.

పలివెల గణేష్ బాబు, అడ్వకేట్, కొత్తగూడెం.
సెల్ : 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలి

భద్రాచలం ఆర్డీవో దామోదరరావు

భద్రాచలం, ఏప్రిల్ 8: శ్రీరామ నవమి, పట్టాభిషేకం మహోత్సవాలను తిలకించేందుకు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి స్వచ్ఛంద సంస్థలు, అధికారులతో సహకరించాలని భద్రాచలం ఆర్డీఓ దామోదరరావు అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో తన చాంబర్‌లో జరిగిన సమావేశం ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఎండలు విపరీతంగా ఉన్నందున ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు స్వచ్ఛమైన మంచినీటిని, మజ్జిగ ప్యాకెట్లను సరఫరా చేస్తున్నారని, స్వచ్ఛంద సంస్థలు అధికారులకు సహకరించాలన్నారు. మీ సంస్థల ద్వారా వలంటీర్లను నియమించాలన్నారు. వలంటీర్లు సెక్టార్ల లోకి వెళ్లేందుకు గుర్తింపు కార్డులు ఇస్తామన్నారు. కార్యక్రమంలో జీఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య, మిషన్ భగీరథ డీఈ శ్రీనివాస్, హెచ్‌ఈవో దుర్గయ్య, జీపీ ఈవో శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చారుగుళ్ల శ్రీనివాస్, విజయలక్ష్మి, దామోదరరావు, రాజారెడ్డి పాల్గొన్నారు.

ముందస్తు ఉగాది వేడుకలు

లక్ష్మీదేవిపల్లి : ఉగాది వేడుకల్లో విద్యార్థులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 8: స్థానిక వివేకవర్ధని హైస్కూల్‌లో సోమవారం ఉగాది వేడుకలు జరిగాయి. 'ఉగాది విశిష్టత'పై వ్యాస రచన పోటీలో విద్యార్థులు పాల్గొన్నారు. ఇంపాక్ట్ క్లబ్, కొత్తగూడెం క్లబ్ అధ్యక్షుడు జవ్వాది వెంకటేశ్వరబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ అమ్మ మహేష్, రాజేష్, నరేంద్రుల రిషికుమార్, పిల్లల మర్రి పిచ్చయ్య, శామ్యూల్ పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 8: స్థానిక శ్రీనగర్ కాలనీ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉగాది వేడుక జరిగింది. పిల్లలు సందడి చేశారు. ఉమెన్స్ గిల్డ్ ప్రధాన కార్యదర్శి చిట్టిమళ్ల శ్వేత, సభ్యులు జానకి, స్వప్న, కల్యాణి, శ్రీలత, స్రవంతి పాల్గొన్నారు.

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 8: ఖమ్మంలో సాహిత్య సంస్థ 'వికాస వేదిక' నిర్వహించిన కవి సమ్మేళనంలో కొత్తగూడేనికి చెందిన యువ కవి రాజేష్.. ఉగాది విశిష్ట సాహిత్య పురస్కారం, సన్మానం అందుకున్నారు. కవి సమ్మేళనంలో ఆయన గజల్ గానం చేశారు.

వేసవి చలివేంద్రాలు ప్రారంభం

అశ్వారావుపేట టౌన్: చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఈవో హరికృష్ణ

గుండాల, ఏప్రిల్ 8: గుండాలలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి ఠాకూర్ రామ్మోహన్ సింగ్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది నాగరాజు, అనిల్, విజయరాజు, బాటయ్య, సమ్మయ్య, దేవేందర్, సంధ్యారాణి, సుజాత, వెంకటలక్ష్మి, రేఖ పాల్గొన్నారు.

అశ్వారావుపేటలో..

అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 8: అశ్వారావుపేట మేజర్‌పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక రింగ్ రోడ్డు సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఈవో గజవెల్లి హరికృష్ణ ప్రారంభించారు. పాదచారులకు, ఇతర ప్రయాణీకులకు వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాలు ఎంతగానో దోహద పడతాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రుగొండలో..

చంద్రుగొండ, ఏప్రిల్ 8: చంద్రుగొండలోని ప్రధాన సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీడీవో అశోక్ ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఉపేందర్, గ్రామస్తులు, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు భేష్

మహంతిని సత్కరిస్తున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు

భద్రాచలం, ఏప్రిల్ 8: పేద ప్రజల సంక్షేమ కోసం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చేపట్టిన సేవా కార్యక్రమాలు భేష్ అని, కార్యక్రమాలకు హర్థిక, ఆర్థిక సహాయ, సహకారాలు అందించిన సిద్ధార్థ్ మహంతి అభినందనీయుడని సొసైటీ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు అన్నారు. సోమవారం ఐఆర్‌సీఎస్ భవనంలో పదోన్నతి పొంది హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ ఐటీసీ పీఎస్‌పీడీ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్తున్న మహంతిని శాలువాతో సత్కరించి, గణపతి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసేమియా, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని గుర్తించేందుకు రూ. 5లక్షల విలువైన 18వేల డయాగ్నిస్టిక్ కిట్‌లను అందించారని అన్నారు. కార్యక్రంలో ఐటీసీ యూనిట్ హెడ్ ప్రణవ్ శర్మ, ఐటీసీ జనరల్ మేనేజర్ శ్యామ్ కిరణ్, హెచ్‌ఆర్ మేనేజర్ చెంగలరావు, ఐఆర్‌సీఎస్ సభ్యులు యోగి సూర్యనారాయణ, జీ రాజారెడ్డి, ఏ జగదీశ్, డాక్టర్లు భానుప్రసాద్, పీ రాజశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఉపాధి పనులు

ఉపాధి హామీ పనుల్లో కూలీలు

చంద్రుగొండ, ఏప్రియ 8: మహత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనులు మండలంలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సోమవారం మండలంలో మూడు వేల మంది కూలీలు పనులకు వచ్చారని ఎంపీడీవో అశోక్ అన్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనులు జరిగేచోట నీడ, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశామని ఎంపీడీవో అన్నారు. వేసవిలో ఎంతమంది పనులు కావాలని అడిగితే అంత మందికి పనులు చూపెడతామన్నారు. పనులను సిబ్బంది, పంచాయతీ సెక్రటరీల పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి.

భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

భద్రాచలం, ఏప్రిల్ 8: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.30లక్షలతో తయారు చేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక తొడుగులను ధరింపజేశారు. తెల్లవారుజామున స్వామికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, తదితర నిత్య పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

సారపాక, ఏప్రిల్ 8: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పేద ముస్లింలకు సోమవారం రంజాన్ తోఫాను అబూబక్ర్ సిద్ధిక్ మసీద్ ఆధ్వర్యంలో మసీద్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు గుల్‌మహ్మద్ అందజేశారు. కార్యక్రమంలో మసీద్ ట్రెజరర్ లాల్‌మహ్మద్, అబ్దుల్ అజీజ్, రసూల్, టిప్పుసుల్తాన్, సాధిక్, మతపెద్దలు పాల్గొన్నారు.

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 8: కొత్తగూడెం రెండవ వార్డు బూడిదగడ్డ బస్తీలో ముస్లింలకు రంజాన్ తోఫాలను సోమవారం తాండ్ర నారాయణరావు(టీఎన్ఆర్) ట్రస్ట్ సభ్యుడు తాండ్ర నాగబాబు పంపిణీ చేవారు.

ఇఫ్తార్ విందు

రామవరం, ఏప్రిల్ 8: రుద్రంపూర్‌లో సోమవారం టీచర్లకు జమాతే ఇస్లామీ హింద్ రుద్రంపూర్ శాఖ అధ్యక్షురాలు ఫాతిమా రజాక్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. శిరీష, కృష్ణకుమారి, ప్రీతిప్లారెన్స్, విజయలక్ష్మి, లక్ష్మీప్రసన్న, అనిత, సరస్వతి, సల్మా, పర్వీన్ సుల్తానా, నుసురత్, లతీఫా, జేఫిషా, షాహీన్, పర్వీన్ భాను, షమీం పర్వీన్ పాల్గొన్నారు.

హుండీ వితరణ

సారపాక, ఏప్రిల్ 8: సారపాకలోని సాకేతపురి ఆంజనేయ స్వామి ఆలయానికి సోము గోవిందరెడ్డి-మమత దంపతుల కుమార్తె సోము సంజనారెడ్డి హుండీ, అన్నదానానికి అవసరమైన వంటసామగ్రిని సోమవారం ఆలయకమిటీకి అందజేశారు. ఆలయకమిటీ నిర్వాహకులు సోము గోవిందరెడ్డి కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

దమ్మపేట, ఏప్రిల్ 8: పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించి లౌకిక పార్టీలను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పుల్లయ్య ఓటర్లను పిలుపునిచ్చారు. దమ్మపేటలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర సంస్థలను స్వార్థ ప్రయోజనాల కోసం వినియోగించుకుంటూ ప్రతి పక్షాలను లేకుండా చేసి ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేందుకు బీజేపీ యత్నిస్తోందన్నారు. సమావేశంలో నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు, పిల్లి నాయుడు, దొడ్డా లక్ష్మీనారాయణ, మోరంపూడి కేశవరావు పాల్గొన్నారు.

సుజాతనగర్ ఎంపీపీగా భూక్యా పద్మావతి

ఎంపీపీని అభినందిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 8: సుజాతనగర్ ఎంపీపీగా సీతంపేట బంజర ఎంపీటీసీ సభ్యురాలు భూక్యా పద్మావతి సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక్కడి ఎంపీపీ పదవి కొన్నాళ్ల నుంచి ఖాళీగా ఉంది. ఆదివారం జరిగిన ఎన్నికల్లో సీపీఐకి చెందిన పద్మావతికి కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఏడుగురు మద్దతునిచ్చారు. ఆమె ఒక్కరే పోటీలో ఉండడంలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. భూక్యా పద్మావతిని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా తదితరులు అభినందించారు.

బార్ అసోసియేషన్ కార్యనిర్వాహక సభ్యుల ఎన్నిక

నూతన కార్యనిర్వాహక సభ్యులతో బార్ అధ్యక్షులు చిర్రా రవికుమార్

మణుగూరు టౌన్, ఏప్రిల్ 8: మణుగూరు బార్ అసోసియేషన్ నూతన కార్యనిర్వాహక సభ్యులను బార్ అధ్యక్షుడు చిర్రా రవికుమార్ సోమవారం ఎంపిక చేశారు. ప్రధాన కార్యదర్శిగా కవిత, ఉపాధ్యక్షుడిగా రామ్మోహన్, లేడీ రిప్రజెంటేటీవ్‌గా వీరంకి పద్మావతి, కోశాధికారిగా కే మధుసూదన్, సహాయ కార్యదర్శిగా సర్వేశ్వరరావు, స్పోర్ట్స్ ఆర్గనైజర్‌గా బద్దం శ్రీనివాస్, లైబ్రేరియన్‌గా అన్వేశ్‌ను ఎంపిక చేశారు.

పోక్సో కేసు నమోదు

టేకులపల్లి, ఏప్రిల్ 8: బంధువుల మైనర్‌ను లొంగదీసుకొని గర్భవతిని చేసిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసిన ఘటన మండలంలో సోమవారం చోటు చేసుకున్నది. బోడు ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. ఓ గ్రామానికి చెందిన 15 సంవత్సరాల బాలికను వరుసకు బావ అయిన బర్లగూడెం పంచాయతీ జంగలపల్లికి చెందిన బంధువుల అబ్బాయి (22 సంవత్సరాలు) బాలికను లొంగదీసుకొని గర్భవతిని చేశాడు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

సరిహద్దులో నిఘా పటిష్ఠం చేయాలి

అశ్వారావుపేట, ఏప్రిల్ 8: రాష్ట్ర సరిహద్దులో గంజాయి అక్రమ రవాణాపై నిఘాను పటిష్ఠం చేయాలని మల్టీ జోన్ వన్ ఐజీ ఏవీ రంగనాథ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన గంజాయి అక్రమ రవాణాపై వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. అనంతరం సీఐ జితేందర్ మాట్లాడుతూ అశ్వారావుపేట సర్కిల్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉండడం వల్ల గంజాయి రవాణాకు ఎక్కువ ఆస్కారం ఉంటుందని, గంజాయి రవాణ, విక్రయించే వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అంబేద్కర్ జయంత్యుత్సవ ఏర్పాట్లపై సమీక్ష

కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్ 8: సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 14 డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంత్యుత్సవం జరగనుంది. దీని ఏర్పాట్లపై యూనియన్ నాయకులు, అధికారులతో పర్సనల్ జీఎం బసవయ్య సోమవారం హెడ్డాఫీస్‌లోని తన చాంబర్‌లో సమీక్షించారు. పర్సనల్ జీఎం శ్రీనివాసరావు, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డీవైపీఎంలు సుశీల్‌కుమార్, శివకుమార్, సీనియర్ పీఓలు పాల్గొన్నారు.

టాటా మ్యాజిక్ వాహనం దగ్ధం

జూలూరుపాడు, ఏప్రిల్ 8: ఇంటి ముందు ఉంచిన టాటా మ్యాజిక్ ఎక్స్‌ప్రెస్ వాహనం ఆదివారం అర్ధరాత్రి దగ్ధమైంది. మండలంలోని శంబునిగూడెం గ్రామస్తుడైన బాధితుడు ఈశాల దినేష్ తెలిపిన వివరాలు.. ఇతడు మూడు నెలల క్రితమే ఈ కొత్త వాహనాన్ని కొనుగోలు చేశాడు. ఆదివారం కిరాయిలకు వెళ్లొచ్చి, సాయంత్రం వేళ గ్రామంలోని తన ఇంటి బయట నిలిపాడు. అది ఆదివారం అర్ధరాత్రి దగ్ధమైంది. రూ.6.30లక్షల విలువైన దీనిని దినేష్ రూ.2లక్షల నగదు చెల్లించి ఫైనాన్స్‌లో తీసుకున్నాడు. మంటలు ఎగిసిపడడంతో అదుపు చేసేందుకు బాధితుడు, స్థానికులు సాహసించలేకపోయారు. వాహనం పూర్తిగా దగ్ధమైంది.

తునికాకు బోనస్ చెల్లించాలి

దమ్మపేట, ఏప్రిల్ 8: తునికాకు కార్మికులను బోనస్ బకాయిలు చెల్లించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకుడు రాము డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సిబ్బందికి అందజేశారు.

వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో హరితహారం

పాల్వంచ, ఏప్రిల్ 8: పట్టణంలోని భజన మందిరంలోగల సీతారామాలయం ఆవరణలో ఆదివారం హరితహారం కార్యక్రమాన్ని వాసవీ క్లబ్, వనితా క్లబ్ నిర్వహించాయి. క్లబ్ సభ్యుఉ చలువాది ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెండు క్లబ్బుల బాధ్యులు పెండ్యాల రోజాలక్ష్మి, గూడెపు శ్రీనివాస్, దుర్గ, ఉమా మహేశ్వరరావు, మణి, వేద పండితులు శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

రామయ్య పెళ్లికి రండి..

రాష్ట్ర గవర్నర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ ఈవో

గవర్నర్‌కు శ్రీరామ నవమి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దేవస్థానం ఈవో

భద్రాచలం, ఏప్రిల్ 8 : భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 17న నిర్వహించే శ్రీరామ నవమి, పట్టాభిషేక మహోత్సవాలకు రావాలని కోరుతూ ఆలయ ఈవో ఎల్.రమాదేవి.. రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో శ్రీరామ నవమి ఆహ్వాన పత్రిక(రాజ పత్రాల)ను సోమవారం అందజేశారు. తొలుత అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం చేసి.. స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారి శ్రీనివాసరెడ్డి, వేద పండితులు ఎస్టీజీ కృష్ణమాచార్యులు, కోటి విష్ణువర్ధనాచార్యులు పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి రూ.లక్ష వితరణ

రూ.లక్ష అందజేసి రసీదు స్వీకరిస్తున్న దాత

భద్రాచలం, ఏప్రిల్ 8: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన పథకానికి కొత్తగూడెం కూలీలైన్‌కు చెందిన లింగాల రాజయ్య గౌడ్, లక్ష్మి దంపతులు రూ.లక్షను ఆలయ అధికారి లింగాల సాయిబాబాకు అందజేసి రసీదు స్వీకరించారు. తొలుత రామయ్యను దర్శించుకొని అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని ఉపాలయాలను సందర్శించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో దేవస్థానం వేద పండితులు హనుమత్ శాస్త్రి, ఎస్టీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉగాది శుభాకాంక్షలు

కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్ 8: సింగరేణీయులకు, వారి కుటుంబీకులకు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఒక ప్రకటనలో ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని దాటిందని, ఇది మనందరి సమష్టి విజయమని పేర్కొన్నారు. సింగరేణి విజయోత్సవాన్ని కూడా ఉగాది పండుగకు జోడించి ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే కూనంనేని..

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 8: జిల్లా ప్రజలకు, అధికార యంత్రాంగానికి, ఉద్యోగులకు, కార్మిక వర్గానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఒక ప్రకటనలో ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ఉన్నత లక్ష్యాల సాధనకు శ్రమించాలని ఆకాంక్షించారు.

బూర్గంపహాడ్, ఏప్రిల్ 8: తెలుగువారి పండుగలన్నీ చాలా అద్భుతంగా ఉంటాయని, వాటిలో ఉగాది పండుగ ఎంతో గొప్పదని జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అన్నారు. ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ ప